

భూదాన్‌పోచంపల్లి : దంతూరులో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కుమార్తె మన్వితారెడ్డి


## ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిని మరోమారు గెలిపించాలి

- ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు

వలిగొండ, నవంబర్ 24 : భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం అన్ని మండలాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని రెడ్లరేపాక, కంచనపల్లిలో ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనితారెడ్డి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేపాక అరుంధతి, సందీప్‌రెడ్డి, మాద శంకర్‌గౌడ్, సూర్యనారాయణ, సత్తిరెడ్డి, డేగల పాండరి, సోలిపురం దేవేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, జాన్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దోతిగూడెం, అంతమ్మగూడెం, దంతూరులో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కుమారె మన్వితారెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షురాలు బత్తుల మాధవీశ్రీశైలంగౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, సర్పంచులు దోటి కుమార్, పగిళ్ల స్వప్నారామ్‌రెడ్డి, వస్పరి పారిజాతామహేశ్, ఎంపీటీసీ రావుల శ్రీదేవీశేఖర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పగిళ్ల సుధాకర్‌రెడ్డి, ముత్యాల మైపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ ముద్దం మల్లేశ్, యువజన విభాగం మండలాధ్యక్ష, కార్యదర్శులు కలుకూరి శ్రీకాంత్, బీమగోని శ్రీకాంత్, ముద్దం శ్రీశైలం పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు ఖాయమైందని మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య అన్నారు. పట్టణంలోని రాయగిరిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల శంకర్‌మాదిగ, వార్డు అధ్యక్షుడు సార నర్సింహాగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు నర్ర బాలరాజు, బొజ్జ బాష, శంకర్ పరమేశ్, సంతోష్, అనీల్‌కుమార్, నందు, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.




భూదాన్‌పోచంపల్లి :13వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్



వలిగొండ : రెడ్లరేపాకలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనితారెడ్డి



భువనగిరి కలెక్టరేట్ : ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ కిష్టయ్య



భువనగిరి సిటీ : పట్టణంలోని 8వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ స్వామి

# బీఎన్ తిమ్మాపురాన్ని దత్తత తీసుకుంటా

- ముంపు బాధితులకు అండగా ఉంటా
- భువనగిరి మండలం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 24 : నృసింహ రిజర్వాయర్‌లో సర్వం కోల్పోయిన బాధితులకు అండగా ఉంటానని, బీఎన్ తిమ్మాపురం గ్రామాన్ని దత్తత తీసుకుని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో బీఎన్ తిమ్మాపురం, వడపర్తి, మన్నేవారిపంపు, హన్మాపురం, తాజ్‌పూర్, అనంతారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అందరూ సీఎం లేనని, ఆరు గ్యారంటీలు భూటకమన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమాల్లో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, పార్టీ మండలాధ్యక్షుడు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నల్లమాస రమేశ్‌గౌడ్, జిల్లా నాయకులు అతికం లక్ష్మీనారాయణగౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, చందుపట్ల రాజేశ్వర్‌రెడ్డి, బల్గూరి మధుసూదన్‌రెడ్డి, జక్క రాఘవేందర్‌రెడ్డి, కేశవపట్నం రమేశ్, ఎడ్ల వెంకట్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, బింగి జంగయ్య, సమీ, గోద చిన్నశ్రీనివాస్, రమేశ్‌గౌడ్, మధు, కుతాడి సురేశ్, వల్లపు విజయ్, వల్లందాసు పరమేశ్ పాల్గొన్నారు.



భువనగిరి కలెక్టరేట్ : వనపర్తిలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, చిత్రంలో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

# కర్ణాటకలో 5 గంటల కరెంట్‌కే దిక్కులేదు

- కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు
- రైతు సంక్షేమ ప్రభుత్వం బీఆర్‌ఎస్
- 24 గంటల కరెంట్ కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- బీబీనగర్ వరకు మెట్రోల్ రైలు
- ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



బీబీనగర్ : గూడూర్‌లో బీఆర్‌ఎస్ ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

బీబీనగర్, నవంబర్ 24 : రైతు సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదని, ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని ఎర్రబెట్టె తండా, అన్నంపట్ల, జైనపల్లి, గూడూరులో కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ దళిత బంధు అందజేస్తామని, ఎవరూ అపోహపడొద్దని సూచించారు. దళిత బంధు కోసం రూ.110కోట్లు విడుదలయ్యాయని ఎన్నికల అనంతరం అందజేస్తామని తెలిపారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బీబీనగర్ వరకు మెట్రో రైలును పొడిగిస్తానని హామీ ఇచ్చారని, బీబీనగర్‌కు మెట్రో వస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో 5 గంటల కరెంట్ ఇవ్వడానికే దిక్కులేదని, ఆ నాయకులు రాష్ట్రానికి వచ్చి ప్రగల్బాలు పలుకుతున్నారని, గంటలు కరెంట్ ఇస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. కర్ణాటక మోడల్‌ను నమ్ముకుంటే కటిక చీకట్లోకి బతకాల్సివస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారని, భవిష్యత్‌లో మరిన్ని పథకాలు తీసుకువస్తారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రభుత్వం పంచిన భూములను అమ్మే హక్కును కల్పిస్తదని, ప్రజలు ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని ప్రతి పథకాన్ని సీఎం కేసీఆర్ అమలు చేస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ మొరిగాడి బాలమల్లేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు పర్వతం శ్రీశైలం, భుక్య లక్పతి, సోము శ్రీనివాస్, పోనుగంటి నర్సింహాచారి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మంచాల రవికుమార్, బీఆర్‌ఎస్ నాయకులు గాదె నరేందర్‌రెడ్డి, ఆకుల ప్రభాకర్, సురకంటి సుధాకర్‌రెడ్డి, మల్లగారి శ్రీనివాస్, మన్నె బాల్‌రాజు, సోము రమేశ్, గుంటిపల్లి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


## జిల్లాలో మోస్తరు వర్షం

- అత్యధికంగా గుండాలలో 42.6మిల్లీ మీటర్లు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 24 : జిల్లాలోని పలు మండలాల్లో గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు మోస్తరు వర్షం కురిసింది. గుండాలలో అత్యధికంగా 42.6 మిల్లీ మీటర్ల వర్షం కురువగా 12.8మిల్లీ మీటర్లు సగటు వర్షపాతం నమోదైనట్లు జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి భూక్యా మాన్యానాయక్ తెలిపారు. ఆత్మకూరు(ఎం)లో మండలంలో 34.2 మిల్లీ మీటర్లు, వలిగొండలో 24.6, మోత్కూరులో 22.6, భూదాన్‌పోచంపల్లిలో 15.2, అడ్డగూడూరులో 13, బీబీనగర్‌లో 10.6, భువనగిరిలో 10.4, చౌటుప్పల్‌లో 8.6, మోటకొండూరులో 6.8, సంస్థాన్ నారాయణపూర్‌లో 6.4, ఆలేరులో 5.4, బొమ్మలరామారంలో 5.2, యాదగిరిగుట్టలో 4.8, తుర్కపల్లి(ఎం)లో 3.4, రామన్నపేటలో 3.2 మిల్లీ మీటర్లు వర్షాపాతం నమోదైనట్లు పేర్కొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరికలు

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 24 : పట్టణంలోని మెహర్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిరిపంగి లక్ష్మయ్య, జిట్టా అభిమానులు 15 మంది శుక్రవారం ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిలువేరు బాలనరసింహ, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, జిల్లా డైరెక్టర్ గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రేవల్లి శ్రీను, ఆకుల రామచంద్రం, రేవల్లి యాదయ్య, ఏర్పుల శివయ్య, ఎతేందర్‌రెడ్డి, లింగస్వామి పాల్గొన్నారు.



ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు